
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
నిజామాబాద్
కామారెడ్డి
గురువారం 26 ఫిబ్రవరి 2026 6 పేజీలు





ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన

# జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డిజిల్లాలో బుధవారం నుండి ప్రారంభమైన ఇంటర్ ప్రథమ సంవత్సరం వార్షిక పరీక్షల సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, ప్రశ్నాపత్రాల భద్రత, సీసీ కెమెరాల పర్య వేక్షణ, విద్యార్థుల హాజరు శాతం,హాల్ టికెట్ల తనిఖీ తదితర అంశాలను ఆయన పరిశీలించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, నిబంధనల ప్రకారం సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు రాయడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సంబం ధిత అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద తగిన భద్రతా ఏర్పాట్లు చేయా లని, మాల్ప్రాక్టీస్‌కు ఆస్కారం లేకుండా కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు మొబైల్ ఫోన్లు పరీక్ష కేంద్రాలకు తీసుకురాకుండా చూడాలని, సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని స్పష్టం చేశారు.కలెక్టర్ వెంట ఇంటర్మీడియట్ అధికారి , తహసిల్దార్ హిమబిందు, ప్రిన్సిపల్, తదితరులు ఉన్నారు.




గోదావరి పుష్కరాలకు

# విస్తృత స్థాయిలో ఏర్పాట్లు

## - కలెక్టర్ ఇలా త్రిపాఠి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

వచ్చే ఏడాది 2027 జూలై 23 నుండి ఆగస్టు 03వ తేదీ వరకు జరుగనున్న గోదావరి పుష్కరాలకు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. పుష్కరాల కోసం చేపట్టాల్సిన పనులు, సదుపాయాలను గుర్తిస్తూ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లో మంగళవారం పోలీస్ కమిషనర్ సాయి చైతన్యతో కలిసి సంబంధిత అధికారులతో కలెక్టర్ గోదావరి పుష్కర ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని గోదావరి పరీవాహక ప్రాంతాలైన కందకుర్తి, తాడ్ బిలోలి, కోస్లీ, తుంగిని, బినోల, ఉమ్మెడ, పోచంపాడ్, సావెల్, తడ్పాకల్, దోంచంద, గుమ్మిర్యాల్ వద్ద 15 పుష్కర ఘాట్లు ఉంటాయని, వీటితో పాటు అనువైన ప్రాంతాలలో మరిన్ని ఘాట్లను గుర్తించవచ్చని అన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గోదావరి నది తీరంలో సౌకర్యాల కల్పన దిశగా పుష్కర ఘాట్ల (మిగతా 2లో)



ప్రజల సహకారంతో

# గ్రామ భద్రతకు బలోపేతం

## - ఫరీద్‌పేట్ గ్రామంలో 24 సీసీ కెమెరాలను ప్రారంభించిన కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలోని మాచారెడ్డి మండలంలోని ఫరీద్‌పేట్ గ్రామంలో గ్రామస్తులు మరియు గ్రామ పాలకవర్గం సంయుక్తంగా సామాజిక బాధ్యతతో ఏర్పాటు చేసిన 24 సీసీ కెమెరాలను కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి బుధవారం అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో పాల్గొన్న ఏఎస్పీ చైతన్య రెడ్డి, మాట్లాడుతూ గ్రామ భద్రత కోసం ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం అభినందనీయమని తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసుల పనితీరుతో సమానమని, ఇది గ్రామ భద్రతకు (మిగతా 2లో)



# బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ చైర్ పర్సన్

**సూర్య,భీమ్‌గల్**

భీమ్‌గల్ మున్సిపల్ చైర్ పర్సన్‌గా బొదిరే నాగమణి, వైస్ చైర్మన్‌గా సంటి లత బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్ చైర్మన్‌చే తొలి సంతకం చేయించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర విత్తనాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, (మిగతా 2లో)





# ప్రజల సహకారంతో గ్రామ భద్రతకు బలోపేతం

**(మొదటి పేజి తరువాయి)**

నిరంతరం నిఘా ఉంచే 'మూడో కన్ను' లాంటిదని పేర్కొన్నారు. గ్రామంలోకి వచ్చే కొత్త వ్యక్తుల కదలికలు, అనుమానాస్పద కార్యకలాపాలను గుర్తించడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఏదైనా నేర సంఘటన జరిగినప్పుడు నిందితులను త్వరితగతిన గుర్తించి అరెస్ట్ చేయడంలో ఈ కెమెరాల దృశ్యాలు పోలీసులకు బలమైన సాక్ష్యాలుగా ఉపయోగపడతాయని, తద్వారా నేరస్థుల్లో భయం పెరిగి నేరాలు తగ్గుముఖం పడతాయని వివరించారు. అనంతరం ఖతీతీఅజవ ఖశ్రీఅజవ కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులకు రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కల్పించిన ఏఎస్పీ, వాహనదారులు ముఖ్యంగా యువత తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అతివేగం, అజాగ్రత్త కారణంగా అమూల్యమైన ప్రాణాలు కోల్పోవద్దని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం జరిమానాల నుంచి తప్పించుకోవ డానికి మాత్రమే కాకుండా, మన ప్రాణ రక్షణ కోసం కూడా ఎంతో ముఖ్యమని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యవహరించి, తమ గ్రామ భద్రతలో భాగస్వాములుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాచారెడ్డి ఎస్ఐ అనిల్, పోలీస్ సిబ్బంది, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ పాలకవర్గ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామ భద్రత కోసం స్వచ్ఛందంగా నిధులు సమకూర్చి సీసీ కెమెరాల ఏర్పాటు చేసిన గ్రామస్తుల చొరవను ఏఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. చివరగా, ఫరీద్‌పేట్ గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేసిన గ్రామస్తుల సామాజిక బాధ్యతను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలు మరియు పోలీస్ శాఖ పరస్పర సహకారంతోనే నేరరహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని, ఇతర గ్రామాలు కూడా ఫరీద్‌పేట్‌ను ఆదర్శంగా తీసుకొని తమ ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా భద్రతా వ్యవస్థను మరింత పటిష్టం చేసుకోవాలని ఆయన సూచించారు.



## నేడు బాధ్యతలు చేపడుతున్న పాలకవర్గం..

**- హాజరుకానున్న ప్రభుత్వ సలహాదారుడు సుదర్శన్ రెడ్డి.**

**సూర్య ఆర్మూర్ ప్రతినిధి**

ఇటీవల నూతనంగా ఎన్నికైన ఆర్మూర్ మున్సిపల్ పాలకవర్గం సభ్యులు గురువారం బాధ్యతలు చేపట్టనున్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ గా గోనె లహరి, వైస్ చైర్మన్ గా కాట్పల్లి వెంకట్ రెడ్డి ఎన్నికైన విషయం విధితమే. శాసనం ద్వారా ఎన్నికై ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం అధికారికంగా బాధ్యతలు చేపడుతున్నారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో మామిడిపల్లి, పెర్కిట్ గ్రామాలను కలుపుకొని 36 మంది కౌన్సిలర్లు ఉన్నారు. ఇందులో 19 మంది కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు విజయం సాధించి అధికారం చేజిక్కించుకున్నారు. ఎనిమిది వార్డుల్లో బిజెపి కి చెందిన కౌన్సిలర్లు ఎన్నిక కాగా, ఐదుగురు టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు విజయం సాధించారు. ఒకరు ఎంఐఎం పార్టీ నుండి ఎన్నిక కాగా మరో ఇద్దరు ఇండిపెండెంట్ అభ్యర్థులు విజయం పొందారు. ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులతో పాటు ఎంఐఎం పార్టీకి చెందిన కౌన్సిలర్ లు కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచారు. దీంతో కాంగ్రెస్ పార్టీకి 22 మంది సభ్యుల బలం చేకూరింది. అయితే గురువారం నూతన పాలకవర్గం సభ్యులు బాధ్యతలు చేపడుతున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ సలహాదారుడు బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరు సుదర్శన్ రెడ్డి హాజరవుతున్నారు. అదేవిధంగా టిపిసిసి అధికార ప్రతినిధి ఏపీ చిన్న శ్రీనివాస్, ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ కుమార్ రెడ్డి లతో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలందరూ హాజరుకానున్నారు.

## రసాయన రహిత వ్యవసాయమే లక్ష్యం..

**- వ్యవసాయ అధికారి నవీన్..**

**సూర్య నవీపేట్**

సహజ వ్యవసాయంపై జాతీయ మిషన్ రసాయన రహిత స్థిరమైన వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఒక ప్రత్యేక కేంద్ర ప్రయోజిత పథకం. దీన్ని గ్రామస్థాయిలో తీసుకెళ్లేందుకు వ్యవసాయదారులతో కలిసి బుధవారం నాళేశ్వర్ గ్రామంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి నవీన్ కుమార్ అన్నారు. ఈ సమావేశంలో సహజ వ్యవసాయం ప్రాముఖ్యత, రసాయన రహిత సాగు ప్రయోజనాలు, నేల ఆరోగ్యము పరిరక్షణ మరియు దిగుబడుల పెంపు గురించి రైతులకు అవగాహన కల్పించారు. నేచురల్ ఫార్మింగ్ పథకం కింద గుర్తించిన 125 మంది రైతులకు మట్టి పరీక్ష విశ్లేషణ ఫలితాల కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్డుల ద్వారా రైతు తమ భూమి యొక్క పోషక స్థితి గురించి తెలుసుకొని సరైన పోషక నిర్వహణ చేపట్టాలని తెలిపారు. రైతులు సహజ వ్యవసాయ పద్ధతులను విస్తృతంగా అవలంబించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆర్మూర్ లావణ్య, ఉపసర్పంచ్ ఆర్మూర్ శ్రీనివాస్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి వసంత్, సిఆర్పిఎస్ పవన, అనిత, కార్యదర్శి అఖిల్, గ్రామ ప్రతినిధులు, సహజ వ్యవసాయం చేస్తున్న రైతులు పాల్గొన్నారు.





## గ్రామ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ అన్నపూర్ణ సామెత మహాదేవ ఊరేగింపు

**సూర్య కమ్మర్ పల్లి**

శ్రీ శ్రీ శ్రీ అన్నపూర్ణ సామెత మహాదేవ స్వామి జాతర సందర్భంగా హాసాకొత్తూర్ గ్రామంలో ఐదు రోజులపాటు గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నంది వాహనం పై శ్రీ న్నపూర్ణ సామెత స్వామి వారిని శేవ పై గ్రామంలోని ప్రతి వాడవాడకు డప్పుల సోంపుతో ఊరేగింపు భజన పాటలతో ఘనంగా నీరవహిస్తారు. ఆరవ రోజు గ్రామంలోని మహాదేవ స్వామి జాతర మహోత్సవ రాథోత్సవంలో మరియు మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందని కావున చుట్టుపక్క గ్రామాల ప్రజలు అందరు అన్నపూర్ణ కల్యాణ మహోత్సవా కార్యక్రమంలో పాల్గొనాలని ఆహ్వానిస్తున్నట్లు గ్రామ కమిటీ అధ్యక్షులు బంగ్లా లింబాద్రి, రాధారపు గంగాధర్, సెక్రటరీ కుందారపు సత్యనారాయణ కమిటీ సభ్యులు మరియు సర్పంచ్ రేవతి గంగాధర్, ఉపసర్పంచ్ ఏనుగు మనోహర్ తెలియజేశారు.

## వాహనదారులకు అవగాహన

**సూర్య వేల్పూర్**



ఆరైవ్ అలైవ్ రెండో విడత ప్రోగ్రాం లో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాహనదారులకు అవగాహన కల్పించడం జరిగిందని ఎస్ఐ సంజీవ్ తెలిపారు. వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించేవారు సీటు బెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలని అన్నారు. మన చిన్న నిర్లక్ష్యం కుటుంబానికి శాపంగా మారుతుందని మన కుటుంబమే కాకుండా మన వల్ల ప్రమాదం జరిగితే ఇతరుల కుటుంబాలు రోడ్డుపాలవుతాయని తెలిపారు. ఈ సందర్భంగా వాహనదారులకు అవగాహన కల్పిస్తూ మరింత మందికి అవగాహన కల్పించాలని సూచించారు.

## పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

**సూర్య బోధన్**



బోధన్ మండలంలోని ఊటుపల్లి గ్రామంలో పెద్ద పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపనోత్సవం గ్రామస్తులు బుధవారం ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం పోచమ్మ విగ్రహ ఊరేగింపు, అలాగే హోమము, అన్నదానం తదితర కార్యక్రమాలు గ్రామస్తులు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ.... గ్రామంలో పాత పోచమ్మ సిమెంటు విగ్రహంతో ఉండడంతోపాటు వాటి స్థానంలో నూతన రాతి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవం నిర్వహించామని గ్రామస్తులు పేర్కొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ ఆడపడుచులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గోదావరి పుష్కరాలకు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు

**(మొదటి పేజి తరువాయి)**

వద్ద వసతులు అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉంటుందన్నారు. స్టాళ్లు, తాగునీరు, తాత్కాలిక గదులు, వాహనాల పార్కింగ్, భద్రత, రూట్ మ్యాప్ ఇతర ఏర్పాట్ల వివరాలను పరిశీలించి, ఆయా శాఖల వారీగా సమగ్ర వివరాలతో ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. భక్తులు పుణ్య స్నానాలు ఆచరించేందుకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాల్సి ఉన్నందున అన్ని అంశాలను నిశితంగా పరిశీలన జరపాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, అదనపు డీసీపీ బస్వారెడ్డి, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ఆర్టీసీ ఆర్.ఎం జ్యోత్స్న, నిజామాబాద్ ఏసీపీ ప్రకాష్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ చైర్ పర్సన్

**(మొదటి పేజి తరువాయి)**

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముత్యాల సునిల్ కుమార్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులను సన్మానించారు. చైర్ పర్సన్ నాగమణి స్వామి మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా పనిచేస్తామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు పట్టణంలో నెలకొని ఉన్న సమస్యలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పరిష్కరిస్తామని, నిలిచి పోయిన 100 పడకల ఆసుపత్రి పనులన్నీ పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని అన్వేష్ రెడ్డి, సునీల్ కుమార్ లు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీసీసీ వైస్ చైర్మన్ రమేష్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పాలెపు నర్సయ్య , కౌన్సిలర్లు పర్స కుశలత అనంతరావు, ఆరెపల్లి శ్రీజ నాగేంద్రబాబు, తోట సతీష్ సందీప్, సంగ్య నాయక్, అంజుమ్ ఆలీ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నె సురేందర్, మల్లెల లక్ష్మణ్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాగిరెడ్డిపేట్ ఏపీఎం గా వెంకటలక్ష్మీ బాధ్యతల స్వీకరణ

**సూర్య, నాగిరెడ్డిపేట్**



నాగిరెడ్డిపేట మండల ఐకెపి ఏపీఎం గా వెంకటలక్ష్మీ బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. నాగిరెడ్డిపేట ఐకెపి ఎపిఎం జగదీష్ కుమార్ బదిలీ అనంతరం నాగిరెడ్డిపేట ఏపిఎంగా ఎల్లారెడ్డి ఎపిఎం రామ్ నారాయణ గౌడ్ కు జిల్లా అధికారులు ఇన్చార్జ్ బాధ్యతలు అప్పజెప్పారు. ప్రస్తుతం ఆయన స్థానంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో విధులు నిర్వహిస్తున్న వెంకట లక్ష్మి ని ప్రభుత్వం నాగిరెడ్డిపేట కు బదిలీ చేశారు. పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం వెంకటలక్ష్మీ మాట్లాడుతూ...మహిళా సంఘాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. మండలంలో మహిళా సమాఖ్యల బలోపేతం, ఆర్థిక స్వావలంబన, ప్రభుత్వ పథకాల అమలువంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు ఆమె వెల్లడించారు.

## యాప్ బుకింగ్ తో రైతులకు యూరియా పంపిణీ

**సూర్యలింగంపేట్**



లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్ గ్రామంలో బుధవారం రైతులకు యాప్ బుకింగ్ తో యూరియ పంపిణీ చేసినట్లు శెట్పల్లి సంగారెడ్డి సొసైటీ స్టాఫ్ అసిస్టెంట్ రవీందర్ తెలిపారు. గ్రామంలోని రైతు వేదికలో శెట్పల్లి సంగారెడ్డి సొసైటీ నుండి యూరియాని పొందుటకు యాప్ ద్వారా యూరియాను బుక్ చేసి 335 యూరియ బస్తాలను రైతులకు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో సెల్స్ మెన్ ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

## శానిటేషన్ సిబ్బందికి సన్మానం

**సూర్య భీమ్‌గల్**



భీమ్‌గల్ మున్సిపల్ కార్యాలయ శానిటేషన్ సిబ్బందిని మున్సిపల్ చైర్మన్ బోదిరే నాగమణి, వైస్ చైర్మన్ సంటి లత సన్మానం చేశారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు సిబ్బంది అంద జేస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. సిబ్బంది కొత్త పాలక వర్గం తో కలిసి సమన్వయంతో కలిసి పని చేయాలని కోరారు. పాలక వర్గం చేపడు తున్న కార్యక్రమాలు ప్రజలకు చేరువ అయ్యేందుకు సిబ్బంది సహకరించాలని కోరారు. సిబ్బంది అందరిని శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమీషనర్ గోపు గంగాధర్, బోదిరే స్వామి, జేజే నర్సింహా, ఇతర కౌన్సిలర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడికి గురికావద్దు

**- మానసిక వైద్యులు డాక్టర్ రమణ**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల కామారెడ్డిలో మంగళవారం పదవ తరగతి విద్యార్థులకు "మానసిక ఒత్తిడి అధిగమించాల్సిన తీరు" అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా మానసిక వైద్యాధికారి డాక్టర్ రమణ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థులకు మానసిక ఆరోగ్యం తప్పనిసరి ముఖ్యమని, పరీక్షా కాలంలో ఎటువంటి మానసిక ఒత్తిడి లేకుండా విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా సంసిద్ధమై పునఃశ్చరణ చేసుకుంటూ చదువుకోవాలని సూచించారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఏదైనా సాధించవచ్చు అని అన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులకు అలసట ఒత్తిడి ఆందోళన నిరాశ లాంటి మానసిక సమస్యలు ఎదురవుతాయని వాటిని అధిగమించేందుకు ప్రణాళిక వేసుకొని కఠిన తరమైన పాఠ్యాంశాలను ముందుగా నేర్చుకొని ఆ తర్వాత సులువు పాఠ్యాంశాలను చదవాలని విద్యార్థులకు సూచించారు. మొబైల్ ఫోన్ ,టీవీలు వాటికి ఈ సమయంలో దూరంగా ఉండాలని, ప్రతి 40 నిమిషాలకోసారి ఓ చిన్నపాటి నడక, యోగ లాంటివి చేయడం వల్ల చదవాలని ఆసక్తి కలుగుతుందని తెలిపారు. తక్కువ మార్కులు వచ్చాయని, ఫెయిల్ అయ్యామని ఇటువంటి దిగులు చెందకుండా కృంగిబాటుకు లోనై ఆత్మహత్య ప్రేరేపిత ఆలోచనలకు దూరంగా ఉండాలని, మరొక్క అవకాశం కోసం ఎదురు చూడాలని విద్యార్థులకు వివరించారు. అయినా మానసిక సమస్యలు తలెత్తితే ఉచిత టోల్ ఫ్రీ నెంబర్ 14416, టెలి మానస్ ను సంప్రదించి కౌన్సిలింగ్ పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైకియాట్రిక్ సోషల్ వర్కర్ డాక్టర్ రాహుల్ కుమార్, ఉపాధ్యాయులు అనురాధ, పద్మ, సంతోషి మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్ సీ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నుల పంపిణి

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండలం వన్నెల్ బి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గున్నాల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు,విద్యార్థులను ఉద్దేశించి వెంకటేష్ గౌడ్ గారు మాట్లాడుతూ,,,విద్యే భవిష్యత్తుకు పునాది. చదువుతో పాటు సమాజం పట్ల బాధ్యత కలిగిన మంచి పౌరులుగా ఎదగాలి. పదో తరగతి పరీక్షలు రాయబోతున్న ప్రతి విద్యార్థి విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు రాజేశ్వర్ రెడ్డీ , చిట్టపూర్ సర్పంచ్ సట్ల ప్రవీణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పబ్బ రాజేష్, .రాజు. దేవేందర్, తౌట్, అరవింద్, రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భవిత సెంటర్లో పిల్లలకు ఆర్ బిఎస్ కే ఆధ్వర్యంలో వైద్య శిబిరం

**సూర్య బాల్కొండ**



బాల్కొండ భవిత సెంటర్లో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు (ఆర్ బి ఎస్ కే) రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు జనరల్ హెల్త్ చెకప్, మరియు ఫిజియోథెరపీ ప్రత్యేక అవసరాల పిల్లలకు ఫిజియోథెరపీ నిర్వహించరు,ప్రత్యేక అవసరాల పిల్లలకు ఫిజియోథెరపీ వైద్యం ఒక వరమని ఫిజియోథెరపీ మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ అన్నారు ప్రతి వారం సోమవారం మరియు గురువారము వారానికి రెండుసార్లు ఉచిత ఫిజియోథెరపీ ఉంటుందని కావున మండలంలోని తల్లిదండ్రులు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు బుధవారం కిసాన్ నగర్ ఉర్దూ మీడియం పాఠశాలలో కొనసాగుతున్న బాల్కొండ భవిత సెంటర్లో ఫిజియోథెరపీ ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి వివిధ రకాల సమస్యలతో బాధపడుతున్నబాలబాలికలను తల్లిదండ్రులు ఈ శిబిరానికి తీసుకురావాలని ఆర్బిఎస్కె డాక్టర్ సూర్యనారాయణ మరియు ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ అఖిల తెలిపారు అనంతరం పిల్లలకు ఫిజియోథెరపీ చేసి తల్లిదండ్రులకు పలు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కే డాక్టర్ సూర్యనారాయణ, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ అఖిల, ఐఆర్పి రాజ నరసయ్య ,ఏఎన్ఎం స్వరూప రాణి, ఆర్ బి ఎస్ కే ఫార్మసిస్టు నిశాంత్ , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పేదవాడి సొంతింటి కల నిర్మాణమే కాంగ్రెస్ లక్ష్యం

**సూర్య వేల్పూర్**

ప్రతి పేదవాడి సొంతింటి కల నిర్మాణమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని తెలంగాణ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి అన్నారు. పచ్చల నడుకూడా గ్రామంలో గోర్తే శారద నరసయ్య నూతన ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా గృహాన్ని మంజూరు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని లబ్ధిదారులు అన్నారు. ఈ కార్యక్రమంలో వేల్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం నర్సారెడ్డి, ఉపసర్పంచ్ రఘు, గ్రామ శాఖ అధ్యక్షులు గుడాల మోహన్, జిల్లా జనరల్ సెక్రటరీ టక్కరి గంగాధర్, జిల్లా ఓబీసీ సెక్రెటరీ లింగేష్, నాయకులు హలీం, నెహ్రూ, జల్లా భూమన్న, కృపాల్, భోజన్న, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ అభివృద్ధి పనులకు ప్రోటోకాల్ పాటించకపోవడం ప్రజాస్వామ్యాన్ని కునీ చేయడమే

**- సర్పంచ్ ధర్మతేజ**

**సూర్య,బీర్కూర్**



ప్రభుత్వ అధికార పనులకు సర్పంచ్ ను పిలవకపోవడం పై ఎమ్మెల్యే, అధికారులపై బీర్కూర్ గ్రామ సర్పంచ్ ధర్మతేజ సబ్ కలెక్టర్ కి ఫిర్యాదు చేశాడు. గ్రామంలో బీర్కూర్, తెలంగాణ తిరుమల దేవస్థానానికి బిటి రోడ్ భూమి పూజ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ ను పిలవకపోవడం ప్రజాస్వామ్యం ను కూని చేయడమేనని సర్పంచ్ ధర్మతేజ తెలిపారు. ప్రజాస్వామ్య సిద్ధాంతాలకు విరుద్ధంగా స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఒక శాసన సభాపతిగా హోదా నిర్వహించి గత 50 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉన్నప్పటికీ, ప్రజల ద్వారా ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధికి సమాచారం అందించకపోవడం,గౌరవం ఇవ్వకపోవడం వారి అధికార అహంకారానికి నిదర్శనంగా, వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని తెలిపారు. స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ ద్వారా మంజూరైన 60 లక్షల రూపాయలతో బీర్కూరు నుండి ప్రకాష్ రావు క్యాంపు మీదుగా తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానానికి భూమి పూజకు గ్రామ సర్పంచును పిలవకపోవడం అవమానకరమని, ఈ విషయమై సబ్ కలెక్టర్ కిరణ్మయికి వినతి పత్రం ద్వారా అందజేయడం జరిగిందని, రాబోయే రోజులలో ఇలాంటి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అలాగే ప్రోటోకాల్ పాటించని అధికారులపై చర్యలు తీసు కోవాలని ఆయన కోరారు.

## అభివృద్ధి పనులను పర్యవేక్షించిన ఎంపీడీవో

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంతో పాటు మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో అభివృద్ధి పనులను బుధవారం ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి సందర్శించి పర్యవేక్షించారు. మొదటగా మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామ శివారులో కొనసాగుతున్న జాతీయ ఉపాధి హామీ పనులను పరిశీలించి, కూలీలకు కల్పించిన సౌకర్యాలను టెక్నికల్ అసిస్టెంట్లను అడిగి తెలుసుకున్నారు. జాబ్ కార్డ్ ఉన్న ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పని కల్పిస్తామని చెప్పారు. అనంతరం గ్రామ నర్సరీని సందర్శించి మొక్కలు ఎండిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని క్షేత్ర సహాయకులకు సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని కొనసాగుతున్న పారిశుద్ధ పనులను స్వయంగా పరిశీలించారు. అన్ని గ్రామాలలో పారిశుద్ధ సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద మల్లారెడ్డి సర్పంచ్ కోడూరి సాయ గౌడ్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, ఉపాధి హామీ సిబ్బంది, ఉపాధిహామీ కూలీలు ఉన్నారు

## శిక్షణ కార్యక్రమంలో హాజరైన సర్పంచులు

**సూర్య బాల్కొండ / ముప్కాల్**



పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఈ మధ్య నూతనంగా ఎన్నికైన సర్పంచులకు రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 19న ప్రారంభమైన శిక్షణ తరగతులు 28 వరకు నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని న్యాక్ అకాడమీలో శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయి. ముప్కాల్ మండలం నుంచి ఆయా గ్రామాల సర్పంచులు ఇట్టి కార్యక్రమంలో హాజరయ్యారు హాజరైన వారిలో నల్లూర్ సర్పంచ్ గంగాధర్, కొత్తపల్లి సర్పంచ్ గంగాధర్,నాగంపేట్ సర్పంచ్ గంగాధర్, వేంపల్లి సర్పంచ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా పనిచేయాలి

**- మాజీ విడిసి అధ్యక్షుడు**

**సూర్య- బిక్కనూర్**



ప్రజలు నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన అభ్యర్థులు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేసే ప్రజల మద్దతు పొందాలని, మండలంలోని రామేశ్వర్ పల్లి మాజీ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తక్కల్ల నరసారెడ్డి చెప్పారు. బుధవారం జిల్లా కేంద్రానికి చెందిన రెడ్డి సంఘ సభ్యులు ఏనుగు శ్రీధర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, కుంట లక్ష్మారెడ్డి ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన సందర్భంగా రెడ్డి సంఘ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘ సభ్యులు నాగర్తి చంద్రారెడ్డి, రెడ్డిగారి రమేష్ రెడ్డి, గంగారెడ్డి, సందుగారి రవీందర్ రెడ్డి, కందడి బాల్ రెడ్డి, పెద్దోళ్ళ సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒకరికి జైలు శిక్ష

**సూర్య బాల్కొండ**

పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తుండగా అడిగేం రాజేశ్వర్ మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డాడు అని ఎస్సై శైలేందర్ అన్నారు. బాల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి బుధవారం కోర్టు 5 రోజుల సాధారణ జైలు శిక్ష విధించరు అని బాల్కొండ ఎస్సై శైలేందర్ బుధవారం తెలిపారు.పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తు ండగా అడిగేం రాజేశ్వర్ మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టు బడ్డాడు. అతనికి కు కౌన్సెలింగ్ నిర్వహించి బుధవారం కోర్టులో హాజరు పరుచుగా ప్రథమ శ్రేణి న్యాయమూర్తి భవ్య శ్రీ 5 రోజుల సాధారణ జైలు శిక్ష విధించినట్లు ఎస్సై శైలేందర్ తెలిపారు. మండల పరిధిలో ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపినట్లయితే వారికీ రూ.10 వేలు జరిమా నా లేదా జైలు శిక్ష లేదా రెండు కూడా విధించే అవకాశం ఉంది కావున ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలను నడపవద్దని ఎస్ఐ శైలేందర్ పేర్కొన్నారు.

# కందకుర్తి పుష్కర ఘాట్ ను సందర్శించిన కలెక్టర్

**- కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**సూర్య రెంజల్**



మండలంలోని కందకుర్తి పుష్కర ఘాట్ ను కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత శాఖల అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. వచ్చే ఏడాది 2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని జిల్లాలోని ప్రధానమైన ఈ పుష్కర ఘాట్ ను క్షేత్రస్థాయిలో సందర్శించి, అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. పుష్కర ఘాట్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడాన్ని గమనించిన కలెక్టర్ సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పుష్కరాల సమయంలోనే కాకుండా ఈ ప్రదేశానికి సాధారణ సమయాలలోనూ భక్తులు తరలివస్తారని, వారి సౌకర్యార్థం పరిసరాల పరిశుభ్రతతో పాటు కనీస సదుపాయాలు భక్తులకు అందుబాటులో ఉండేలా చూడాల న్నారు. గోదావరి పుష్కరాలకు ఈ ఘాట్ వద్ద వీ.వీ.ఐ.పీలు, లక్షలాదిగా భక్తులు పుణ్య స్నానాలకు తరలివచ్చే అవకాశాలు ఉన్నందున ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వాహనాల పార్కింగ్, మరుగుదొడ్లు, తాత్కాలిక గదులు, భక్తులు బస చేసేందుకు వీలుగా తగిన వసతి, షామియానాలు వంటివి పక్కాగా అందుబాటులో ఉండాలన్నారు. భక్తులకు పూర్తి స్థాయిలో పటిష్ట భద్రత కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులు వంటలు చేసుకునేందుకు వీలుగా కిచెన్ షెడ్ నిర్మించాలని సూచించారు. పుష్కర ఘాట్ వద్ద మెట్లు, ఘాట్ వంటి వాటికి అవసరమైన మేర మరమ్మతులు చేయించాలని అన్నారు. ఘాట్ వద్ద ప్రమాదాలకు ఆస్కారం లేకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలని, హైమాస్ లైట్లు ఏర్పాటు చేయాలని, రహదారికి మరమ్మతులు జరిపించాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ విజయరామారావు, తహసిల్దార్ శ్రావణ్ కుమార్ ఎంపీడీవో కమలాకర్, బోధన్ ఏసిపి శ్రీనివాస్, సర్పంచ్ షేక్ గయాసోద్దీన్, రూరల్ సీఐ విజయ్ బాబు, ఎస్సై చంద్రమోహన్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఉపసర్పంచ్ నాగేష్, సంబంధిత శాఖల అధికారులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## పోలీస్ కళాబృందంచే అవగాహనా కార్యక్రమం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలంలోని పోసానిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పోలీసులు పలు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ రాజేష్ చంద్ర ఆదేశానుసారం సబ్-ఇన్స్పెక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలు, మైనర్ డ్రైవింగ్, సైబర్ నేరాలు, టోల్ ఫ్రీ నంబర్ 1930, షిటీమ్స్, వివిధ సామాజిక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. షి టీమ్ నం 8712686094, అత్యవసర సమయంలో డైల్ 100 కాల్ చేయాలని, ఇన్ స్టాగ్రామ్, ఫేస్ బుక్, సోషల్ మీడియాతో జాగ్రత్తగా ఉండాలని, మంచి లక్ష్యంతో చదువు కోవాలని, ఏ చిన్న కేసు అయినా జీవితాలు నాశనం అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్ రామంచ తిరుపతి, శేషరావు, సాయిలు, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, గందె ప్రశాంత్ కుమార్, జ్యోత్స్న, శివకృష్ణ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇజూకి మందులను వాడకంపై రైతులకు అవగాహన

**సూర్య రెంజల్**



రైతులు పండిస్తున్న వరి పంటలను కాపాడుకునేందుకై డాక్టర్ బ్రాండ్ వారి ఇజుకి మందుల వాడకం పై అవగాహన కల్పించినట్లు సీఈవో దుశాంత్ తెలిపారు. బుధవారం రెంజల్ మండలంలోని కూనేపల్లి గ్రామ శివారులో రైతులు వేసినటువంటి పంటలను కాపాడుకునేందుకై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ... ఇజుకి మందులను వాడినట్లయితే వరి పంటలో వచ్చే పాము పొడ తెగులు మరియు అగ్గి తెగులు కాపాడుకొని, పంట యొక్క దిగుబడి పెంచుకోవచ్చు అన్నారు. వ్యాధి కనిపించినట్లయితే రైతులు వెంటనే ఇజుకి వారి మందులను పిచకారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్రాప్ మేనేజర్ మనోజ్ బండారి, పి ఎల్ ఎం అజయ్ గుప్తా, జెడ్డిఎం రవీందర్ రావు, ఎగ్జిక్యూటివ్స్ నరేష్ గౌడ్, హరీష్, శ్రవణ్ గౌడ్, సెల్ఫ్ ఎగ్జిక్యూటివ్ జైశ్రీరామ్, గ్రామ సర్పంచ్ లు మల్లేష్, విజయ్, రైతులు లక్ష్మణ్, రాజేశ్వర్, లింగం,సాయిలు, గంగదాసు,నాగరాజు, బాగేపల్లి, కల్యాపూర్, కునేపల్లి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పాలకవర్గ సమావేశంలో అభివృద్ధి పనులకు తీర్మానం

**సూర్య రెంజల్**



గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకై పలు అభివృద్ధి పనులకు తీర్మానం చేపట్టినట్లు సర్పంచ్ రాథోడ్ అశోక్ తెలిపారు. రెంజల్ మండలంలోని మౌలాలి తాండ గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం సమావేశాన్ని సర్పంచ్ అధ్యక్షతన నిర్వహిం చారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధి కొరకు పలు పనులకు తీర్మానం చేపట్టడం జరిగిందని, అందులో ముఖ్యంగా పలు కాలనీలో త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు తీర్మానం చేపట్టినట్ల తెలిపారు. 15 ఫైనాన్స్ ద్వారా వచ్చినటువంటి నిధులతో ట్రాక్టర్ ఈఎంఐ లను మరియు పాత బకాయిలను చెల్లించడం జరిగిందని పంచాయతీ కార్యదర్శి రజినీ తెలిపారు.గ్రామంలోని విద్యుత్ దీపాలు మరియు ఇతర కార్యక్రమాలకు కూడా తీర్మానం చేపట్టినట్లు తెలిపారు. ఈ సమావేశంలో వార్డు సభ్యులు భూమాబాయి, బీజన్, నిర్మల,అనిత సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన ఎస్సై

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని ఎస్సై ఆంజనేయులు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బందోబస్తును పరిశీలించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్ష సమయంలో జిరాక్స్ దుకాణాలను ఉంచాలని ఆదేశాలు ఇచ్చామని, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమైనట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

## ప్రజా ప్రభుత్వం పేదల ప్రభుత్వం

**సూర్య బాల్కొండ/ మెండోరా:**



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలతో పేదల సొంతింటి కల నెరవేరుతుందాని, అక్రమాలకు తావులేకుండా పారదర్శకంగా బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ గౌరవ నియులు ముత్యాల సునీల్ కుమార్ ప్రత్యేక చొరవతో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం జరుగుతుందనీ. మెండోరా మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం భూమి పూజ చేయడం జరిగింది శంకుస్థాపన చేసారు లబ్ధిదారులు జోగు గంగారాం, రాధా సీఎం రేవంత్ రెడ్డీ కి, బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ సునీల్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రమోద్ కుమార్, ఉప సర్పంచ్ రాజేశ్వర్, కాంగ్రెస్ నాయకులు అశోక్, సాయిరెడ్డీ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జీవ రసాయనం పై సెమినార్

**సూర్య మోపాల్**



తెలంగాణ విశ్వావిద్యాలయంలో రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ (లండన్) సంయుక్త ఆధ్వర్యంలో నేసనల్ సైన్స్ డే సందర్భంగా ఈ నెల 28న రసాయన, జీవ రసాయన స్వరూప పురోగతి పై సదస్సు జరగనుంది. ఈ సదస్సుకు సంబంధించిన పోస్టర్ ను యునివర్సిటీ ఉపకులపతి ఆచార్య టి. యాదగిరిరావు ఆవిష్కరించారు. హైదరాబాద్ చాప్టర్ నుండి రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ ప్రతినిధులు వక్తలుగా హాజ రవుతారని కన్వీనర్ డాక్టర్ వాసం చంద్రశేఖర్ తెలిపారు.

## త్రాగునీటి సమస్య పరిష్కారాన్ని కోసం బోర్లు ఏర్పాటు

**సూర్య రెంజల్**



రాబోయే వేసవి కాలంలో ప్రజలకు త్రాగు నీటి సమస్య రాకుండా ఉండేందుకై బోర్లను వేయించినట్లు సర్పంచ్ తిరుపతి లలిత హన్మండ్లు తెలిపారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలో గల ఒకటవ వార్డు మరియు 12 వార్డులలో బుధవారం బోర్లను వేయించినట్లు సర్పంచ్ తెలిపారు. రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి సమస్య ప్రజలకు తలెత్తకుండా ఉండేందుకై పంచాయతీ నిధుల నుండి రెండు బోర్లను వేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చీలం మానసా రాకేష్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజేందర్రావు, వార్డు సభ్యులు శ్రీకాంత్, కృష్ణవేణి, రమ్య, షబ్బీర్, రజాక్, గ్రామ పెద్దలు శేఖర్, రఫిక్,ఇంద్రారెడ్డి, ఇర్ల రాజు, గంగాధర్, రవి, అంజయ్య, దాయం,రెడ్డి, సల్మాన్, మధు తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదాలపై భద్రతా అవగాహన సదస్సు

**సూర్య బాల్కొండ /ముప్కాల్**




ముప్కాల్ మండల కేంద్రంలో పోలీసులు రోడ్ ప్రమాదాల ప్రణాళిక లో భాగంగా రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. వాహనదారులు రోడ్ నియమాలు పాటించాలని, ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, రోడ్డులో కుడివైపు నుండే ఓవర్టేక్ చేయాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని కోరారు,మద్యం సేవించి, హెల్మెట్ లేకుండా,రూల్స్ పాటించకుండా వాహనాలు నడిపితే కటిన చర్యలు తప్పవని ఎస్ఐ కిరణ్ పాల్ తెలిపారు, ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ తోగర్ల సురేష్ మరియు పోలీస్ సిబ్బంది, వాహన దారులు తదితరులు పాల్గొన్నారు.

## పైప్ లైన్ లీకేజీ గుంతలు పూడ్చివేత

**సూర్య కమ్మరపల్లి**



కమ్మర్ పల్లి మండలంలోని హసాకొత్తూర్ గ్రామంలో పలు చోట్ల పైపులైన్ లీకేజీల గ్రామంలో ఉన్న అన్ని మరమ్మత్తుల కోసం తీసిన గుంతలను బుధవారం వెంటనే పూడ్చారు. పైప్ లైన్ లీకేజీలు ఏర్పడగా లీకేజీలను సరి చేసి బ్లేడ్ ట్రాక్టర్ సహాయంతో గుంతలను పూడ్చినట్లు ఎంపిడివో చింత. రాజ శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నవీన్, ఉప సర్పంచ్ ఏనుగు మనోహర్, కారోబార్ రమణ ,కనక నర్సయ్య,కమ్మరి మహేష్ పాల్గొన్నారు.

## చర్చి పాస్టర్లు ఛైర్మన్‌కు, వైస్ ఛైర్మన్‌కు శాలువాతో సన్మానం

**- క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షుడు సుజిత్**

**సూర్య ఎల్లారెడ్డి**



మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ వైస్ చైర్మన్ మత్తమాల. భాగ్యవతినీ ఎల్లారెడ్డి నియోజక వర్గ క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షుడు సుజిత్ కుమార్ ఆధ్వర్యంలో క్రిస్టియన్ సోదరులు బుధ వారం మర్యాద పూర్వక కలిసి శాలువా తో సన్మానం చేసి పూల బొకే ను అందచేశారు ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి నియోజవర్గం క్రిస్టియన్ మైనార్టీ సుజిత్ కుమార్ఎల్లారెడ్డి. షాలోమ్ రాజ్ చర్చ్ సంఘ పాస్టర్ జాన్ భాస్కర్, పాస్టర్ రవి సంఘ విశ్వాసులు మర్లు సాయి బాబు. కుసుల కంటి సాయిలు. ఏలియా. రత్నం. తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అధికారులతో విస్తృతస్థాయి సమావేశం దిశా నిర్దేశం చేసిన కలెక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల అధికారులతో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సమీక్షా సమావేశం నిర్వహించారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో మునిసిపల్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో ప్రధానంగా ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ పురోగతి పి ఎం ఎ వై -యూ పనుల ప్రగతి అమృత్ పనుల అమలు స్థితి ఆస్తి పన్ను ,ఇతర పన్నుల వసూళ్ల విపత్తు నిర్వహణ చర్యలు ప్రకటన బోర్డుల ద్వారా ఆదాయం పెంపు ఏబీసీ సెంటర్ నిర్వహణ శానిటేషన్ వాహనాల అందుబాటు వినియోగం టీ జి -బి పాస్ అమలు స్థితి, వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నీటి సరఫరా కార్యాచరణ ప్రణాళిక



ప్లాంటేషన్ నిర్వహణ అక్రమ ఆక్రమణలపై చేపట్టిన చర్యలు, తదితర అంశాల పై సమగ్రంగా చర్చించి పురోగతిని సమీక్షించారు. మున్సిపల్ వార్డ్ అధికారులు, సిబ్బంది ప్రతీ రోజూ ఫీల్డ్ కు వెళ్లాలని, సంబంధిత పనుల పర్యవేక్షణ చేసి ఫోటో పంపాలని శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. విధులలో నిర్లక్ష్యం వహించకుండా విధులు సక్రమంగా నిర్వహించాలని అన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలని, అర్హులైన లబ్ధిదారులకు త్వరితగతిన గృహాలు మంజూరు చేసి గ్రౌండింగ్ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే పి ఎం ఎ వై -యూ , అమృత్ పనులను నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని సూచించారు. ఆస్తి పన్ను వసూళ్లలో శాతం పెంపు సాధించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని, ప్రకటన బోర్డుల ద్వారా ఆదాయాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేసవి కాలంలో తాగునీటి కొరత లేకుండా ముందస్తు ప్రణాళికతో పని చేయాలని ఆదేశించారు. శానిటేషన్, ప్లాంటేషన్ నిర్వహణ, అక్రమ ఆక్రమణల తొలగింపు వంటి అంశాలలో నిర్లక్ష్యం ఉండకూడదని హెచ్చరించారు. ప్రతి అంశంపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మధుమోహన్, మున్సిపల్ కమిషనర్లు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య కమ్మర్‌పల్లి**



ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో చింత. రాజ శ్రీనివాస్ తెలిపారు. బుధవారం కమ్మర్ పల్లి మండల కేంద్రంలోని పల్లె గుట్ట వద్ద జరుగుతున్న సిసిటీ పనులను ఎంపిడివో పూర్తి స్థాయిలో సందర్శించి పరిశీలించి ప్రత్యేకంగా కూలీల హాజరు అతనే తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పని ప్రదేశంలో కల్పిస్తున్న మౌలిక వసతులపై ఫీల్డ్ అసిస్టెంట్ ను ఆరా తీసి పలు సూచనలు చేశారు. ప్రభుత్వం ప్రకటించిన కొలతల ప్రకారం పనులు పూర్తిచేసి దినసరి కూలి పొందాలని సూచించారు. పనుల్లేని ప్రతి కూలీలకు ఉపాధి హామీ పనులు ఎంతగానో ఉపయోగం తోడ్పడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో విద్యానంద్, ఫీల్డ్ అసిస్టెంట్ రమ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ క్లీన్ స్వీప్ చేసింది

**- ఎమ్మెల్యే నవీన్ యాదవ్**

**సూర్య- బిక్కనూర్**



ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో అన్ని మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చెయ్యడం అభినందనీయమని, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ చెప్పారు. బుధవారం ఆర్మూర్ వెళుతూ మండల కేంద్ర శివారులో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనకు మున్సిపల్ ఫలితాలు నిదర్శనమన్నారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను పార్టీ నాయకులు కార్యకర్తలు నెలలోకి బలంగా తీసుకువెళ్లడంలో ఫలితాలు అనుకూలంగా వచ్చాయన్నారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం చేసేందుకు పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా తొలిసారి మండలానికి వచ్చిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డిసిసిబి మాజీ అధ్యక్షులు ఎడ్ల రాజారెడ్డి, నాయకులు అంకం రాజు పాటిల్,,శ్యామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులపై ప్రత్యేక ద ష్టి

**సూర్య బోధన్**



బోధన్ పట్టణంలోని మునిసిపల్ 1వ వార్డ్‌లో దోమల బెడద నివారించడా నికి మాలాతీయన్ ద్రావణాన్ని పిచికారీ చేశారు. ఈ సందర్భంగా మునిసి పల్ చైర్‌పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి మాట్లాడుతూ పట్టణ ప్రజల ఆరోగ్య రక్షణ ధ్యేయంగా మునిసిపల్ యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టింది. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా బోధన్ పట్టణంలో పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక ద ష్టి సారించామని, ప్రజలు కూడా తమ ఇళ్ల పరిసరాల్లో నీరు నిలువ ఉండకుండా జాగ్రత్త వహించి మునిసిపల్ సిబ్బందికి సహకరి ంచాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, కౌన్సిలర్లు లక్ష్మీ శ్రీరామ్మూర్తి, శరత్‌రెడ్డి, వీర భద్రరావు, రామక ష్ణ రెడ్డి, చింటు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘం భవనానికి భూమి పూజ చేసిన ఎంపీడీవో తహెరా బేగం

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలోని భిక్నూర్ గ్రామపంచాయతీలో. ( ఎస్ హె చ్) మహిళా సంఘం భవనానికి భూమి పూజ చేసారు బుధవారం ఎంపీడీవో తాహెరా బేగం ఈ కార్యక్రమానికి హాజరై భూమి పూజ చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ చాకలి సాయిలు, ఉప సర్పంచ్ మ్యాతరి ఆంద్రయ్య, వార్డ్ మెంబర్స్, తాహెరా , ఎంపీవో ప్రకాష్, పంచాయతీ కార్యదర్శి స్వప్న, మహిళా సంఘం అధ్యక్షులు, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డిజిల్లాలో బుధవారం నుం డి ప్రారంభమైన ఇంటర్ ప్రథమ సంవత్సరం వార్షిక పరీక్షల సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకస్మికంగా సందర్శించి పరిశీలి ంచారు. పరీక్షా కేంద్రంలో విద్యా ర్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, ప్రశ్నాపత్రాల భద్రత, సీసీ కెమెరాల పర్య వేక్షణ, విద్యార్థుల హాజరు శాతం, హాల్ టికెట్ల తనిఖీ తదితర అంశాలను ఆయన పరిశీలించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, నిబంధనల ప్రకారం సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు రాయడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రా ల వద్ద తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలని, మాల్ప్రాక్టీస్‌కు ఆస్కారం లేకు ండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు మొబైల్ ఫోన్లు పరీక్ష కేంద్రాలకు తీసుకురాకుండా చూడాలని, సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట ఇంటర్మీడియట్ అధికారి , తహసిల్దార్ హిమబిందు, ప్రిన్సిపల్, తదితరులు ఉన్నారు.

## గ్రామీణ ప్రాంత విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**- బిజెపి నాయకురాలు మీరాతాయి**

**సూర్య నాగిరెడ్డిపేట్**



గ్రామీణ ప్రాంత విద్యార్థులు పట్టణ ప్రాంత విద్యార్థులకు దీటుగా చదువుతోపాటు క్రీడల్లో రాణించి, తల్లిదండ్రులకు, గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని మండల బిజెపి నాయకురాలు మీ రాతాయి అన్నారు. ఈనెల 21నుండి 23 తేదీల్లో జరిగిన రాష్ట్రస్థాయి నెట్ బాల్ క్రీడల్లో ప్రతిభ కనబరిచి బ్రాన్జ్ మెడల్స్ సాధించిన జి మనోహర్ ను బుధవారం మండలంలోని చీనూర్ గ్రామానికి చెందిన మండల బిజెపి నాయకురాలు మీరా తాయి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. రాష్ట్రస్థాయితో పాటు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి నాగిరెడ్డిపేట్ మండలానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్ర మంలో , బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు హనుమాన్లు, వార్డు సభ్యులు రాజు, విద్యార్థి తల్లిదండ్రులు సాయిలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో నష్టపోయిన పంటల పరిశీలన

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలంలోని ఇటీవల కురిసిన అకాల వర్షాలకు గాను కొత్తపెల్లి మరియు ఇతర గ్రామా లలో నష్టపోయిన పంటలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం నర్సారెడ్డి, వ్యవసాయ అధికారి ఏఈఓ స్నేహ పరిశీలించారు. ఈ సంద ర్భంగా అకాల వర్షానికి నష్టపోయిన పంటలను అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని ఈ సందర్భంగా వ్యవసాయదారులకు తెలియజేశారు. అకాల వర్షాలకు మొక్కజొన్న జొన్న పంటలు నేలకొరవడంతో రైతులు నష్టపోయారని ప్రభుత్వానికి నివేదిక సమర్పించి ఆదుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కృష్ణారెడ్డి రఘుపతి పాల్గొన్నారు.

## జాతీయ సెమినార్‌కు ముస్తాబవుతున్న కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల( స్వయంప్రతిపత్తి) లో రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఈనెల 27, 28 తేదీలలో నిర్వహించనున్న జాతీయ సెమినార్ కోసం కళాశాల సర్వాంగ సుందరంగా సిద్ధమవుతోందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయ్ కుమార్ తెలిపారు. 60 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగి, న్యాక్ 'ఏ' గ్రేడ్ సాధించిన ఈ కళాశాల, ఇప్పుడు జాతీయ స్థాయి అతిథులకు స్వాగతం పలికేందుకు ముస్తాబవుతోంది. కళాశాల ప్రవేశ ద్వారం వద్ద రోడ్డుకు ఇరువైపులా మట్టితో చదును చేసి సుందరీకరణ పనులు చేపట్టారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు పెయింటింగ్ పనులు పూర్తి చేసి స్వచ్ఛమైన వాతావరణాన్ని కల్పించారు. సెమినార్ కోసం అత్యాధునిక డిజిటల్ సెమినార్ హాల్‌ను సిద్ధం చేశారు. ఈ సెమినార్‌కు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి, జాతీయ మరియు రాష్ట్ర స్థాయి విశ్వవిద్యాలయాల నుంచి ప్రముఖ ఆచార్యులు, విశ్లేషకులు విచ్చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకృష్ణారెడ్డి, కళాశాల విద్య కమిషనర్ శ్రీమతి దేవసేన ఐఎఎస్, ప్రస్తుత రేరా చైర్మన్, పూర్వ కామారెడ్డి కలెక్టర్ డాక్టర్ సత్యనారాయణ తదితరులు హాజరుకానున్నారు. నూతన విద్యా విధానం 'లో మార్పులు, దేశాభివృద్ధిలో ఉన్నత విద్య ప్రాధాన్యతపై ఆచార్యులు, పరిశోధక విద్యార్థులు తమ పరిశోధనా పత్రాలను సమర్పించనున్నారు. "ఈ జాతీయ సెమినార్ నిర్వహణ ద్వారా కళాశాల ర్యాంకింగ్‌ను, నాణ్యతా ప్రమాణాలను మరింత మెరుగుపరుచుకునే అవకాశం ఉంది. - డాక్టర్ కె. విజయ్ కుమార్, ప్రిన్సిపాల్ & సెమినార్ చైర్మన్."ప్రతిష్ఠాత్మకమైన మా కళాశాలలో ఈ సెమినార్ నిర్వహించడం వల్ల విద్యాపరంగా కళాశాల కీర్తి మరింత పెరుగుతుంది. వైస్ ప్రిన్సిపల్, సెమినార్ కన్వీనర్ డాక్టర్ కె. కిష్టయ్య, అన్నారు.

## శ్రీనగర్ కాలనీ, వినాయక్ నగర్‌లో ప్రధాన్ మంత్రి భారతీయ జన ఔషధి కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

**సూర్య ఇందూర్**

నిజామాబాద్ నగరంలోని శ్రీనగర్ కాలనీ, వినాయక్ నగర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ప్రధాన్ మంత్రి భారతీయ జన ఔషధి కేంద్రాన్ని ఇందూరు అర్బన్ ఎమ్మెల్యే శ్రీ ధన్‌పాల్ సూర్యనారాయణ , జన ఔషధ కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన కేంద్రంలోని మందుల నిల్వలు, సదుపాయాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జన ఔషధి పథకం ఆరోగ్య రంగంలో ఒక విప్లవాత్మక నిర్ణయమని అన్నారు. సాధారణ ప్రజలు ఎక్కువ ఖర్చుతో మందులు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఉండగా, ఇప్పుడు అదే నాణ్యత కలిగిన ఔషధాలు 50% నుండి 90% వరకు తక్కువ ధరలకు అందుబాటులోకి రావడం గొప్ప విషయమని తెలిపారు.ఈ కేంద్రంలో 2000కు పైగా నాణ్యమైన జనరిక్



ఔషధాలు, 300కు పైగా సర్జికల్ పరికరాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులకు, వృద్ధులకు, పేద కుటుంబాలకు ఈ కేంద్రం ఎంతో ఉపయుక్తమవుతుందని అన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా వేలాది జన ఔషధి కేంద్రాలు ప్రారంభమవుతున్నాయని, ఆరోగ్య సేవలను ప్రతి కుటుంబానికి చేరవేయడం లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలు ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకుని తక్కువ ధరలో నాణ్యమైన మందులు పొందాలని ఆయన పిలుపునిచ్చారు. భవిష్యత్తులో నియోజకవర్గంలో మరిన్ని జన ఔషధి కేంద్రాలు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భ ంగా జన ఔషధి కేంద్ర యజమానులు రాథోడ్ ఆశ రాథోడ్ అక్షయ్ లకు ఎమ్మెల్యే హృదయపూర్వక శుభాకాం క్షలు తెలియజేస్తూ, ప్రజలకు తక్కువ ధరలో నాణ్యమైన ఔషధాలు అందించే ఈ సేవా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్ర మంలో 22వ డివిజన్ కార్పొరేటర్ వైష్ణవి, సుధ గారు. 45వ డివిజన్ కార్పొరేటర్ బొబ్బిలి సువర్ణ, వేణు . 19 డివిజన్ కార్పొరేటర్ నాగోల్లా లక్ష్మి నారాయణ . బీజేపీ నాయకులు ,ప్రభాకర్, పవన్ ముందడ , స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలకు పటిష్ట పోలీస్ బందోబస్తు

**-జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర వెల్లడి**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు – సెక్షన్ 163 BNSS అమలు: జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర,కామారెడ్డి జిల్లా పరిధిలో నిర్వహించబడనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ . రాజేష్ చంద్ర, తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా సజావుగా జరిగేలా అన్ని అవసరమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.జిల్లా పరిధిలోని మొత్తం 37 పరీక్ష కేంద్రాల్లో తేది ఫిబ్రవరి 25నుండి మార్చ్ 18 వరకు ప్రతిరోజూ ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పరీక్షలు నిర్వహించబడనున్నాయి. పరీక్షల సమయంలో శాంతిభద్రతలను పరిరక్షించుటకు పరీక్షల నిర్వహణలో ఎటువంటి అంతరాయం కలగకుండా ఉండేందుకు పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో సెక్షన్ 163 BNSS (సెక్షన్ 144) అమలు చేయబడినట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణలో భాగంగా ప్రశ్నా పత్రాల రవాణా మరియు భద్రత కొరకు ప్రత్యే క పోలీస్ ఎస్కార్ట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవి ధంగా పరీక్ష కేంద్రా ల పరిసర ప్రాంతా ల్లో అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.విధించిన నిబంధనలు ఏమనగా పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడరాదు.పరీక్ష కేంద్రాల వద్ద నిషేధిత వస్తువులతో తిరగడం పూర్తిగా నిషేధించబడింది. పరీక్ష కేంద్రాల నుండి 200 మీటర్ల పరిధిలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు తేది 25 ఫిబ్రవరి నుండి మార్చ్ 18 వరకు ప్రతిరోజూ ఉదయం 08:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల



వరకు మూసివేయాలని ఆదేశించారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు పరీక్ష సమయం కంటే కనీసం అరగంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరి కరాలు తీసుకురావద్దని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహించబడతాయ పేర్కొన్నారు. ఇంటర్మీడి యట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. విధించిన నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ప్రజలు పోలీసు శాఖకు సహకరించి పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు సహాయపడాలని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర కోరారు.

## చిరుతపులి రాకుండా చర్యలు చేపడతాం

**-ప్రజలు ఆందోళన చెందవద్దు -ఎఫ్ఆర్ఓ సంజయ్ గౌడ్**

**సూర్య-నవీపేట్**

గ్రామంలోకి చిరుతపులి రాకుండా చర్యలు చేపడతామని, గ్రామస్తులు ఆందోళన చెందవద్దని ఫారెస్ట్ రేంజ్ అధికారి సంజయ్ గౌడ్ అన్నారు. అబ్బాపూర్ (ఎం) గ్రామంలో సోమ వారం తెల్లవారుజామున బెల్లిడిగ అబ్బయ్య చెందిన లేక దూడపై చిరుత పులి దాడి చేసి చంపి వేసిన విషయం తెలిసిందే. అబ్బాపూర్(ఎం) గుట్ట ప్రాంతం నుంచి గ్రామంలోకి చిరుతపులి ప్రవేశిస్తున్న మార్గాలను మంగ ళవారం అటవీశాఖ అధికారులు గ్రామస్తులతో కలిసి పరిశీలించారు. గ్రామంలోకి చిరుతపులి ప్రవేశించి పశువుల పై దాడి చేయకుండా ఉండేందుకు ఎలాంటి చర్యలు చేపడదామని గ్రామస్తులతో చర్చించారు. చిరుతపులి గ్రామంలోకి ప్రవేశిస్తున్న మార్గాలలో కంచె ఏర్పాటుచేసి అడ్డుకునేందుకు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరడంతో హుటాహుటిన చర్యలు చేపట్టిన అటవీశాఖ అధికారులు కంచె ను గ్రామస్తులకు అందజేసి ప్రస్తుతం బ్రిడ్జి మార్గంలో వేయాలని మిగతాది త్వరలోనే అందజేస్తామని అన్నారు. అనంతరం గత సంవత్సరం చిరుత దాడిలో మృతి చెందిన రెండు లేగ దూడలకు సంబంధించి రూ,10 వేలు నష్టపరిహారం మంజూరైనట్లు, మంజూరు పత్రాన్ని సర్పంచ్ శ్రీనివాస్ చేతుల మీదుగా బాధితునికి అందజేశారు. ఈ సందర్భంగా సంజయ్ గౌడ్ మాట్లాడుతూ. గ్రామ స్తులు భయాం దోళన చెందకుండా, చిరుతపులి కనిపిస్తే వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అంది ంచాలని కోరినారు. మృతి చెందిన లేగ దూడకు సంబంధించి నష్టపరిహారాన్ని అంచనా వేసి ఉన్నతాధికారులకు ఆన్లైన్




ద్వారా అందజేశామని తెలిపారు. అత్యవసర పనులు ఉంటే తప్ప రాత్రి వేళలలో ఒంటరిగా బయటకు వెళ్లకూడదని హెచ్చరించారు. గొర్రెలు, మేకలు లేగ దూడలను రాత్రి సమయంలో సురక్షిత ప్రాంతాలలో ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెంజల్ సెక్షన్ ఆఫీసర్ కుతూబుద్దీన్, సెక్షన్ ఆఫీసర్ జహూర్ హుల్ హక్, బీట్ ఆఫీసర్ సుధీర్, గ్రామస్తులు పసుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సంసిద్ధత కోసం ప్రత్యేక మోటివేషన్ క్లాస్

**-కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు వసుధ**

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండలంలోని శెట్పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ ఎలమంచి రామకృష్ణ పదవ తరగతి విద్యార్థుల సంసిద్ధత కోసం ప్రత్యేక మోటివేషన్ క్లాస్ ఇవ్వడం జరిగిందని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు వసుధ తెలిపారు.బుధవారం కాంప్లెక్స్ పరిధిలో ఉన్నటువంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శెట్పల్లి,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పర్మల్ల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శెట్పల్లి సంగారెడ్డి పదవ తరగతి విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ చెప్పడం జరిగిందన్నారు.ఇందులో ముఖ్యంగా పదవ తరగతి పబ్లిక్ పరీక్షల దృష్ట వారిలో పరీక్షల పట్ల భయాన్ని పోగొట్టి ఇష్టపూర్వకంగా,మానసికంగా వారిని పరీక్షలకు సంసిద్ధులను చేసేలాగా మోటివేట్ చేయడం కోసమే ఈ ప్రత్యేక క్లాసులు అన్నారు.ఈ కార్యక్రంలో శేషయ్య,సందీప్,ఉపాధ్యాయ బృందం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## రాజంపేట మండలం కొండాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**సూర్య రాజంపేట**

రాజంపేట మండల ంలోని కొండాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన పరిశీలి ంచారు. భోజన నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలను తనిఖీ చేసి, 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడి భోజనం పై వారి అభిప్రాయాలను తెలుసు కున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రత్యక్షంగా మమేకమై తరగతి గదిలో 10 వ తరగతి విద్యార్థులతో కలిసి లెక్కల ప్రక్రియ (గణిత సమస్యలు) చేయించి వారి అవగాహన స్థాయిని తెలుసుకున్నారు. విద్యా ర్థుల ప్రతిభను అభినందిస్తూ, గణితం పై ఆసక్తి పెంపొందించు కోవాలని సూచించారు. సమస్యలను సులభంగా పరిష్కరించే పద్ధతులను వివరించి, నిరంతర అభ్యాసం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని ప్రోత్సహిం చారు.విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో చదువులో ముందుకు సాగాలని, ఉపా ధ్యాయులు కూడా విద్యార్థులకు బోధనలో నూతన పద్ధతులను అవలంబి ంచాలని కలెక్టర్ సూచించారు.అలాగే, సి.ఎస్.ఆర్ ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని కలెక్టర్ ప్రారంభించారు. విద్యార్థులు పఠనం పై ఆసక్తి పెంపొందించుకోవాలని, గ్రంథాలయాన్ని సమర్థవంతంగా వినియోగిం చుకోవాలని సూచించారు.పాఠశాలలో ఏర్పాటు చేసిన Atal Tinkering Labs లో కోడింగ్ , రోబోటిక్స్ విభాగాల్లో విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను పరిశీలించి వారిని అభినందించారు. సాంకేతి క విద్యలో ముందంజలో ఉండాలని ప్రోత్సహించారు.పాఠశాల వసతులు, బోధన విధానం, తరగతి గదుల నిర్వహణ తదితర అంశాలను సమీక్షించి, విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని అధికా రులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) రాజు , మండల విద్యాధికారి పూర్ణచంద్రరావు , మండల ఎండీఓ బాలకృష్ణ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర , ఉపాధ్యాయ బృందం , ఇతర అధికారులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య రాజంపేట**

జిల్లాలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. బుధవారం రాజం పేట మండలం కొండాపూర్ లో లబ్ధిదారులు నిర్మించుకుంటున్న సంబంధిత గ్రామాన్ని సందర్శించి నిర్మాణంలో ఉన్న ఇళ్ల పనుల తీరును సమీక్షించారు.ఈ సందర్భంగా ఇంటిని నిర్మించుకుంటున్న లబ్ధిదారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని నాణ్యమైన నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఇళ్ల నిర్మాణం వేగవంతంగా పూర్తి చేసి, నిర్ణీత గడువులోగా లబ్ధిదారులకు గృహప్రవేశం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పారదర్శకంగా పనులు నిర్వహించాలని స్పష్టం చేశారు. అవసరమైన నిర్మాణ సామగ్రి, సాంకేతిక సహాయం లభ్యమయ్యేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు.కలెక్టర్ వెంట పిడి హౌసింగ్ విజయపాల్ రెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.



## పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలి

**- మానిటరింగ్ అధికారి వేణుగోపాల్**

**సూర్య,లింగంపేట్**

మూడవ తరగతి ముగిసే సమయానికి విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలని మానిటరింగ్ అధికారి వేణుగోపాల్ ఉపాధ్యాయులకు సూచించారు.ఆయన బుధవారం లింగంపేట్ మండలంలోని నాగారం ప్రాథమిక పాఠశాల,నల్లమడుగు ప్రాథమిక పాఠశాల,లింగంపేట్ బాలికల ప్రాథమిక పాఠశాల లో ఫౌండేషన్ లెర్నింగ్ స్టడీ అసెస్మెంట్ ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్స్ కు సహకరించాలని ఉపాధ్యాయులకు ఆయన తెలిపారు.వచ్చే నెలలో మూడవ తరగతి విద్యార్థులకు జరగబోయే మార్క్ టెస్టకు సన్నద్ధం చేయాలన్నారు.ఈ పర్యవేక్షణలో స్థానిక మండల విద్యాశాఖ అధికారి షౌకత్ అలీ,ఎఫ్ఎల్ఎన్ రిసోర్స్ పర్సన్ అఖిల్,సిఆర్పిలు పాల్గొన్నారు.

